Time : 3 Hours

A

Booklet Code AM 2010 A

Marks : 160

**Instructions :**

(*i*) Each question carries *one* mark.

ప్రతి ప్రశ్నకు ఒక మార్కు కలదు.

(*ii*) Choose correct answer to the following questions and darken, with HB pencil, the corresponding digit 1, 2, 3 or 4 in the circle pertaining to the question number concerned in the OMR Answer Sheet, separately supplied to you.

దిగువ ఇచ్చిన ప్రతి ప్రశ్నకు సరియైన సమాధానమును ఎన్నుకొని దానిని సూచించే అంకె 1, 2, 3 లేక 4 వేరుగా ఇచ్చిన OMR సమాధాన పత్రములో ప్రశ్నకు సంబంధించిన సంఖ్యగల పేటికను HB పెన్సిల్‌తో నల్లగా చేయవలెను.

---

## BOTANY

1. Study the following lists :

| List I | | List II | |
|---|---|---|---|
| (A) | The oldest book on agriculture | (I) | Robert Hooke |
| (B) | Micrographia | (II) | Camerarius |
| (C) | Description of sexual reproduction in plants | (III) | Van Leeuwenhock |
| | | (IV) | Parasara |
| (D) | Role of chromosomes in heredity | (V) | Sutton and Boveri |

ఈ క్రింది జాబితాలను అధ్యయనం చేయండి :

| జాబితా I | | జాబితా II | |
|---|---|---|---|
| (A) | అతి ప్రాచీన వ్యవసాయ గ్రంథం | (I) | రాబర్ట్ హుక్ |
| (B) | మైక్రోగ్రాఫియా | (II) | కామేరేరియస్ |
| (C) | మొక్కలలో లైంగిక ప్రత్యుత్పత్తిని వర్ణించుట | (III) | వాన్ లీవెన్‌హాక్ |
| | | (IV) | పరాశరుడు |
| (D) | అనువంశికతలో క్రోమోసోమ్‌ల పాత్ర | (V) | సట్టన్, బవేరి |

The *correct* match is :

ఇది సరియైన జోడింపు:

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (II) | (IV) | (III) | (V) |
| (2) | (IV) | (III) | (V) | (II) |
| (3) | (II) | (III) | (I) | (V) |
| (4) | (IV) | (I) | (II) | (V) |

---

Rough Work

2. The following plants are devoid of some vital organs. Arrange these in the order of absence of root, stem, leaf, flower and fruit, respectively :

(I) *Rafflesia*
(II) *Equisetum*
(III) *Ceratophyllum*
(IV) *Gnetum*
(V) *Taeniophyllum*

ఈ క్రింది మొక్కలలో కొన్ని ముఖ్యమైన అంగాలు ఉండవు. వీటిని వరుసగా వేళ్ళు, కాండం, పత్రం, పుష్పం, ఫలం లేనివిగా అమర్చండి :

(I) రఫ్లేసియా
(II) ఈక్విసిటమ్
(III) సెరటోఫిల్లమ్
(IV) నీటమ్
(V) టీనియోఫిల్లమ్

The *correct* order is :

ఇది సరియైన క్రమం:

| | | | | | |
|---|---|---|---|---|---|
| (1) | (V) | (I) | (III) | (II) | (IV) |
| (2) | (II) | (IV) | (I) | (III) | (V) |
| (3) | (I) | (III) | (V) | (IV) | (II) |
| ✓(4) | (III) | (V) | (I) | (II) | (IV) |

3. A teacher was explaining about a plant whose venation pattern is basically similar to *Eryngium*, fruit is berry and stem shows signs of perennation. He was trying to arrive at one of the following :

✓(1) Musa (2) Brinjal
(3) Glory lily (4) Mango

ఒక టీచర్, మౌలికంగా ఎరింజియమ్ వంటి ఈనెల వ్యాపనం గల ఒక మొక్కను గురించి వివరిస్తున్నాడు. ఆ మొక్క మృదు ఫలం కలిగి, కాండం దీర్ఘకాలికత్వంగా జీవించే లక్షణాలను చూపుతుంది. అతడు ఈ క్రింది వానిలో ఒకదానిని గురించి తెలపడానికి ప్రయత్నిస్తున్నాడు:

✓(1) మ్యూసా (2) వంగ
(3) నాభి (4) మామిడి

Rough Work

4. Study the following lists :

| List I | | List II | |
|---|---|---|---|
| (A) | Cohesion among the anthers only | (I) | *Citrus* |
| (B) | Cohesion of staminal filaments only into bundles | (II) | *Cucurbita* |
| (C) | Adhesion of stamens to tepals | (III) | *Allium* |
| (D) | Adhesion of stamens to sepals | (IV) | *Grevillea* |
| | | (V) | *Helianthus* |

ఈ క్రింది జాబితాలను అధ్యయనం చేయండి :

| జాబితా I | | జాబితా II | |
|---|---|---|---|
| (A) | పరాగకోశాలు మాత్రమే సంసంజనమవుతాయి | (I) | సిట్రస్ |
| (B) | కేసరదండాలు మాత్రమే సంసంజనం చెంది పుంజాలుగా ఉంటాయి | (II) | కుకుర్బిటా |
| (C) | కేసరాలు పరిపత్రభాగాలతో అసంజనమవుతాయి | (III) | అలియమ్ |
| (D) | కేసరాలు రక్షక పత్రాలతో అసంజనమవుతాయి | (IV) | గ్రెవిల్లియ |
| | | (V) | హీలియాంథస్ |

The *correct* match is :

ఇది సరియైన జోడింపు:

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (V) | (II) | (IV) | (III) |
| (2) | (IV) | (I) | (II) | (V) |
| (3) | (V) | (II) | (IV) | (III) |
| ✓(4) | (V) | (I) | (III) | (IV) |

5. From the following, identify the plants having inflorescences with male, female and sterile flowers :

(I) *Casuarina* (II) *Vernonia*

(III) *Colocasia* (IV) *Ficus*

ఈ క్రింది వానిలో పురుష, స్త్రీ మరియు వంధ్య పుష్పాలతో కూడిన పుష్ప విన్యాసాలను కలిగి ఉండే మొక్కలను గుర్తించండి :

(I) కాజురైనా (II) వెర్నోనియా

(III) కొలకేసియా (IV) ఫైకస్

(1) (I), (II) (2) (II), (III)

✓(3) (III), (IV) (4) (I), (IV)

Rough Work

6. Fruits which break at maturity into number of pieces equal to the number of carpels are found in :

(I) *Aristolochia*
(II) *Datura*
(III) *Dolichos*
(IV) *Abelmoschus*

పక్వ దశలో, ఫలదళాల సంఖ్యకు సమానమైన భాగాలుగా పగిలే ఫలాలు వీటిలో కనిపిస్తాయి :

(I) అరిస్టలోఖియా
(II) దతూర
(III) డాలికస్
(IV) అబిల్‌మాస్కస్

(1) (I), (II) (2) (II), (III)
(3) (I), (IV) (4) (III), (IV)

7. **Assertion (A) :** In *Fritillaria*, the embryo sac is described as tetrasporic type.
**Reason (R) :** In *Fritillaria*, four megaspore mother cells are involved in the formation of an embryo sac.

The *correct* one is :

(1) Both (A) and (R) are true and (R) is the correct explanation of (A)
(2) Both (A) and (R) are true but (R) is not the correct explanation of (A)
(3) (A) is true but (R) is false
(4) (A) is false but (R) is true

**నిశ్చితం (A) :** ఫ్రిటిలేరియాలో పిండకోశాన్ని చతుఃసిద్ధబీజ వర్గక రకంగా వర్ణిస్తారు
**కారణం (R) :** ఫ్రిటిలేరియాలో నాలుగు స్థూల సిద్ధబీజ మాతృ కణాలు పిండకోశ వృద్ధిలో పాల్గొంటాయి

ఇది సరియైనది:

(1) (A) మరియు (R) రెండూ సరియైనవి, (A) కు (R) సరియైన వివరణ
(2) (A) మరియు (R) రెండూ సరియైనవి కాని (A) కు (R) సరియైన వివరణ కాదు
(3) (A) సరియైనది కాని (R) సరియైనది కాదు
(4) (A) సరియైనది కాదు కాని (R) సరియైనది

**Rough Work**

8. The ratio of components of male flower of *Smilax*, female flower of *Ruscus*, modified reproductive shoots of *Scilla* and *Tephrosia* is :

స్మైలాక్స్ పురుష పుష్పాల, రస్కస్ స్త్రీ పుష్పాల, సిల్లా, టెఫ్రోషియాలలో రూపాంతరం చెందిన ప్రత్యుత్పత్తి ప్రకాండాల యొక్క అంశాల నిష్పత్తి:

(1) 4 : 3 : 5 : 7 (2) 7 : 5 : 4 : 3
(3) 7 : 3 : 5 : 4 (4) 4 : 7 : 5 : 4

9. The ratio of the cohorts of the first two subclasses of Dicotyledonae in Bentham and Hooker classification is :

బెంథామ్-హూకర్ వర్గీకరణ విధానంలో డైకాటిలిడనెలోని మొదటి రెండు ఉపతరగతులలో గల కోహోర్టుల నిష్పత్తి:

(1) 1 : 1 (2) 2 : 3
(3) 5 : 7 (4) 3 : 2

10. **Assertion (A) :** Phylogenetic systems of classification are considered as post-Darwinian.

**Reason (R) :** They are proposed after the publication of the book 'Origin of Species'.

The *correct* one is :

(1) Both (A) and (R) are true and (R) is the correct explanation of (A)
(2) Both (A) and (R) are true but (R) is not the correct explanation of (A)
(3) (A) is true but (R) is false
(4) (A) is false but (R) is true

**నిశ్చితం (A) :** వర్గవికాస వర్గీకరణ వ్యవస్థలను డార్విన్ తరువాతివిగా పరిగణిస్తారు

**కారణం (R) :** ''ఆరిజిన్ ఆఫ్ స్పీషీస్'' అనే గ్రంథ ప్రచురణ తరువాత అవి ప్రతిపాదించబడినవి

ఇది సరియైనది:

(1) (A) మరియు (R) రెండూ సరియైనవి, (A) కు (R) సరియైన వివరణ
(2) (A) మరియు (R) రెండూ సరియైనవి కాని (A) కు (R) సరియైన వివరణ కాదు
(3) (A) సరియైనది కాని (R) సరియైనది కాదు
(4) (A) సరియైనది కాదు కాని (R) సరియైనది

**Rough Work**

**11.** Identify the *true* statement in the following :

(1) Each nucleosome consists of a core of five types of nine histone molecules

✓(2) Oxidation of fatty acids and synthesis of phospholipids occur in peroxisomes

(3) Telocentric chromosome contains two unequal arms

(4) Smaller sub-unit of ribosome contains the enzyme peptidyl transferase

ఈ క్రింది వానిలో సరియైన దానిని గుర్తించండి :

(1) ప్రతి న్యూక్లియోసోమ్ ఐదు రకాలకు చెందిన తొమ్మిది హిస్టోన్ అణువులతో ఏర్పడిన కోర్‌ను కలిగి ఉంటుంది

✓(2) పెరాక్సిసోమ్‌లలో క్రొవ్వు ఆమ్లాల ఆక్సీకరణ, ఫాస్ఫోలిపిడ్ల సంశ్లేషణ జరుగుతాయి

(3) టీలోసెంట్రిక్ క్రోమోసోమ్‌లో రెండు అసమాన బాహువులు ఉంటాయి

(4) రైబోసోమ్ యొక్క చిన్న ఉప ప్రమాణంలో పెప్టిడైల్ ట్రాన్స్‌ఫరేజ్ ఎన్‌జైమ్ ఉంటుంది

**12.** Activity of ligase enzyme is found in :

(1) Leptotene (2) Zygotene

✓(3) Pachytene (4) Diplotene

లైగేజ్ ఎన్‌జైమ్ క్రియాత్మక చర్య ఇందులో జరుగుతుంది :

(1) లెప్టోటీన్ (2) జైగోటీన్

✓(3) పాకిటీన్ (4) డిప్లోటీన్

**13.** If there are 135 hydrogen bonds between two strands of a fragment of DNA double helix which contains 23 Guanine nitrogen bases, what is its total length ?

(1) 19.04 Å ✓(2) 190.4 Å

(3) 1904 Å (4) 190.4 nm

23 గ్వానీన్ నత్రజని క్షారాలను కలిగిన ఒక DNA ద్వంద్వ కుండలి ఖండితం యొక్క రెండు పోచల మధ్య మొత్తం 135 హైడ్రోజన్ బంధాలు ఉన్నచో, దాని మొత్తం పొడవు ఎంత?

(1) 19.04 Å ✓(2) 190.4 Å

(3) 1904 Å (4) 190.4 nm

**Rough Work**

14. Which of the following statements related to plant structure are *true* ?

(I) The cotyledons of *Mouriria* have trichosclereids

(II) Young sieve elements possess cytoplasm without nucleus

(III) Cells of pericycle in dicot root are capable of dedifferentiation

(IV) Cork lacks stomata but yet performs gaseous exchange

మొక్క నిర్మాణానికి సంబంధించి ఈ క్రింది వివరణలలో ఏవి సరియైనవి?

(I) మొరీరియా బీజదళాల్లో రోమాకార దృఢ కణాలుంటాయి

(II) లేతచాలనీ మూలకాలలో కేంద్రకంలేని కణద్రవ్యం ఉంటుంది

(III) ద్విదళ బీజ వేరు పరిచక్రంలోని కణాలు ప్రతివిభేదం చెందడానికి సమర్థవంతమైనవి

(IV) బెండులో పత్రరంధ్రాలు ఉండవు కాని ఇది వాయు వినిమయంను జరుపుతుంది

(1) (I), (II)
(2) (II), (III)
(3) (III), (IV)
(4) (II), (IV)

15. Identify the plant in which the tangential walls of collocytes are excessively thickened but radial walls are thin :

(1) *Monstera*
(2) *Cucurbita*
(3) *Lactuca*
(4) *Eupatorium*

చాలా మందమైన స్పర్శరేఖీయ కవచాలు, పలుచటి వ్యాసార్థ కవచాలతో నిర్మితమైన కొల్లోసైట్‌లను కలిగిన మొక్కను గుర్తించండి :

(1) మోన్‌స్టెరా
(2) కుకుర్బిటా
(3) లాక్టుకా
(4) యూపెటోరియమ్

16. Closely and compactly arranged fundamental tissue is not found in :

(1) Prothallus of *Pteris*
(2) Medulla of dicot stem
(3) Columella of *Funaria*
(4) Adaxial mesophyll of *Nerium*

దగ్గరగా, దట్టంగా అమరి ఉండే మౌలిక కణజాలం దీనిలో కనిపించదు :

(1) టెరిస్ ప్రథమాంకురం
(2) ద్విదళ బీజ కాండం దవ్వ
(3) ఫ్యునేరియా స్తంభిక
(4) నీరియమ్ అభ్యక్షతలంలోని పత్రాంతరం

**Rough Work**

17. Study the following lists :

| List I | | List II | |
|---|---|---|---|
| (A) | Heterophyllous plant | (I) | *Asparagus* |
| (B) | Plant without roots | (II) | *Wolffia* |
| (C) | Plant with largest simple leaves | (III) | *Sagittaria* |
| (D) | Plant with succulent roots | (IV) | *Tribulus* |
| | | (V) | *Victoria regia* |

ఈ క్రింది జాబితాలను అధ్యయనం చేయండి :

| జాబితా I | | జాబితా II | |
|---|---|---|---|
| (A) | భిన్నపత్రయుత మొక్క | (I) | ఆస్పరాగస్ |
| (B) | వేరురహిత మొక్క | (II) | ఉల్ఫియా |
| (C) | అతిపెద్ద సరళపత్రాలను కలిగిన మొక్క | (III) | సాజిట్టేరియా |
| (D) | రసభరిత వేళ్లుగల మొక్క | (IV) | ట్రిబ్యులస్ |
| | | (V) | విక్టోరియా రీజియా |

The *correct* match is :

ఇది సరియైన జోడింపు:

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| ✓(1) | (III) | (II) | (V) | (I) |
| (2) | (III) | (IV) | (II) | (I) |
| (3) | (I) | (V) | (III) | (II) |
| (4) | (III) | (I) | (II) | (V) |

Rough Work

18. Study the following lists :

| List I | List II |
|---|---|
| (A) Ribbon shaped leaves | (I) *Calotropis* |
| (B) Shiny leaf surfaces | (II) *Ceratophyllum* |
| (C) Swollen and spongy petiole | (III) *Potamogeton* |
| (D) Dissected leaves | (IV) *Vallisneria* |
| | (V) *Eichhornia* |

ఈ క్రింది జాబితాలను అధ్యయనం చేయండి :

| జాబితా I | జాబితా II |
|---|---|
| (A) రిబ్బన్ ఆకృతి పత్రాలు | (I) కెలోట్రాపిస్ |
| (B) పత్ర ఉపరితలం మెరుస్తూ ఉండటం | (II) సెరటోఫిల్లమ్ |
| (C) స్పాంజివంటి, ఉబ్బిన పత్రవృంతాలు | (III) పొటమోజిటాన్ |
| (D) చీలిపోయి ఉండే పత్రాలు | (IV) వాలిస్‌నేరియా |
| | (V) ఐకార్నియా |

The *correct* match is / ఇది సరియైన జోడింపు:

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (III) | (IV) | (I) | (II) |
| (2) | (IV) | (I) | (V) | (II) |
| (3) | (V) | (I) | (II) | (III) |
| (4) | (IV) | (II) | (V) | (III) |

19. Study the following lists :

| List I | List II |
|---|---|
| (A) T. H. Morgan | (I) Coined the term Genetics |
| (B) G. J. Mendel | (II) Linkage |
| (C) Bateson | (III) Checker board |
| (D) Reginald C. Punnett | (IV) Laws of Heredity |
| | (V) Mutations |

ఈ క్రింది జాబితాలను అధ్యయనం చేయండి :

| జాబితా I | జాబితా II |
|---|---|
| (A) టి. హెచ్. మోర్గాన్ | (I) జెనిటిక్స్ అనే పదాన్ని ప్రవేశపెట్టడం |
| (B) జి. జె. మెండల్ | (II) సహలగ్నత |
| (C) బేట్‌సన్ | (III) గళ్ళపటం |
| (D) రెగినాల్డ్ సి. పున్నెట్ | (IV) అనువంశిక సిద్ధాంతాలు |
| | (V) ఉత్పరివర్తనలు |

The *correct* match is / ఇది సరియైన జోడింపు:

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (III) | (IV) | (I) | (II) |
| (2) | (II) | (IV) | (I) | (III) |
| (3) | (I) | (II) | (V) | (IV) |
| (4) | (IV) | (III) | (II) | (I) |

**Rough Work**

20. **Assertion (A) :** Induced mutations are widely used in crop improvement.
**Reason (R) :** Physical and chemical mutagens cause genetic variability in a population and produce only desirable characters.

The *correct* one is :
(1) Both (A) and (R) are true and (R) is the correct explanation of (A)
(2) Both (A) and (R) are true but (R) is not the correct explanation of (A)
✓(3) (A) is true but (R) is false
(4) (A) is false but (R) is true

**నిశ్చితం (A) :** ప్రేరిత ఉత్పరివర్తనాలను సస్యాభివృద్ధిలో విస్తారంగా ఉపయోగిస్తారు
**కారణం (R) :** భౌతిక మరియు రసాయనిక ఉత్పరివర్తన జనకాలు జనాభాలో జన్యు వైవిధ్యాలను కలిగిస్తాయి మరియు వాంఛనీయమైన లక్షణాలను మాత్రమే కలుగచేస్తాయి.

ఇది సరియైనది:
(1) (A) మరియు (R) రెండూ సరియైనవి, (A) కు (R) సరియైన వివరణ
(2) (A) మరియు (R) రెండూ సరియైనవి కాని (A) కు (R) సరియైన వివరణ కాదు
✓(3) (A) సరియైనది కాని (R) సరియైనది కాదు
(4) (A) సరియైనది కాదు కాని (R) సరియైనది

21. How many zygospores are formed in a 100-celled filament of *Spirogyra affinis* if all cells are involved in conjugation ?
100-కణాలు గల స్పైరోగైరా అఫినిస్‌లో అన్ని కణాలు సంయుగ్మంలో పాల్గొంటే ఎన్ని సంయుక్త సిద్ధబీజాలు ఏర్పడుతాయి?

(1) 99 ✓(2) 50
(3) 49 (4) 1

22. Identify the *correct* sequence of the stages in the life cycle of *Rhizopus* after the reduction division of zygospore :
✓(1) Promycelium → germ sporangium → germ spores → mycelium
(2) Promycelium → germ spores → germ sporangium → mycelium
(3) Mycelium → promycelium → germ spores → germ sporangium
(4) Promycelium → mycelium → germ sporangium → zygospores

రైజోపస్ జీవిత చక్రంలో సంయుక్త సిద్ధబీజం క్షయకరణ విభజన తర్వాత దశల సరియైన క్రమాన్ని గుర్తించండి :
✓(1) ప్రథమ శిలీంధ్రజాలం → బీజసిద్ధ బీజాశయం → బీజసిద్ధ బీజాలు → శిలీంధ్రజాలం
(2) ప్రథమ శిలీంధ్రజాలం → బీజసిద్ధ బీజాలు → బీజసిద్ధ బీజాశయం → శిలీంధ్రజాలం
(3) శిలీంధ్రజాలం → ప్రథమ శిలీంధ్రజాలం → బీజసిద్ధ బీజాలు → బీజసిద్ధ బీజాశయం
(4) ప్రథమ శిలీంధ్రజాలం → శిలీంధ్రజాలం → బీజసిద్ధ బీజాశయం → సంయుక్త సిద్ధబీజాలు

**Rough Work**

23. Study the following lists :

| | List I | | List II |
|---|---|---|---|
| (A) | Neck of archegonium in *Funaria* | (I) | Two nucleated |
| (B) | Neck of archegonium in *Pteris* | (II) | Two celled |
| (C) | Neck canal cell in *Pteris* | (III) | Zero |
| (D) | Neck canal cells in *Cycas* | (IV) | Six vertical rows of cells |
| | | (V) | Four vertical rows of cells |

ఈ క్రింది జాబితాలను అధ్యయనం చేయండి :

| | జాబితా I | | జాబితా II |
|---|---|---|---|
| (A) | ఫ్యునేరియాలో ఆర్కిగోనియమ్ కంఠం | (I) | ద్వికేంద్రకయుతం |
| (B) | టెరిస్‌లో ఆర్కిగోనియమ్ కంఠం | (II) | ద్వికణయుతం |
| (C) | టెరిస్‌లో కంఠకుల్యా కణం | (III) | సున్న |
| (D) | సైకస్‌లో కంఠకుల్యా కణాలు | (IV) | ఆరు నిలువు వరస కణాలు |
| | | (V) | నాలుగు నిలువు వరస కణాలు |

The *correct* match is :

ఇది సరియైన జోడింపు:

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (III) | (IV) | (II) | (V) |
| ✓(2) | (IV) | (V) | (I) | (III) |
| (3) | (III) | (IV) | (II) | (I) |
| (4) | (IV) | (III) | (V) | (I) |

24. False statement related to *Cycas* is :

(1) Motile male gametes and pollen tube are involved in fertilization

(2) Endosperm formation occurs before fertilization

(3) Ovule contains pollen chamber

✓(4) Gametophytic tissue is not found in seeds

సైకస్‌కు సంబంధించి తప్పుగా వ్యక్తపరచిన వాక్యం :

(1) ఫలధీకరణలో చలన పురుషబీజాలు, పరాగ నాళాలు పాల్గొంటాయి

(2) అంకురచ్ఛదం ఫలధీకరణం కంటే ముందే ఏర్పడుతుంది

(3) అండంలో పరాగరేణువుల కుహరం ఉంటుంది

✓(4) సంయోగ బీజద కణజాలం విత్తనాలలో కనిపించదు

Rough Work

25. Study the following combinations and identify *correct* matches :

(I) *Bacillus vulgaris*—Saprophyte—Mineralization

(II) *Erwinia amylovora*—Saprophyte—Biopesticide

(III) *Agrobacterium tumefaciens*—Saprophyte—Genetic Engineering

(IV) *Bdellovibrio bacteriovorus*—Parasite—Water purification

ఈ క్రింది సంయోజనాలను అధ్యయనం చేసి సరియైన జోడులను గుర్తించండి :

(I) బాసిల్లస్ వల్గారిస్—పూతికాహారి—ఖనిజీకరణ

(II) ఎర్వీనియా అమైలోవోరా—పూతికాహారి—బయోపెస్టిసైడ్

(III) అగ్రోబాక్టీరియమ్ ట్యూమిఫేసియన్స్—పూతికాహారి—జెనిటిక్ ఇంజనీరింగ్

(IV) డెల్లోవిబ్రియో బాక్టీరియోవోరస్—పరాన్నజీవి—నీటి పరిశుద్ధత

(1) (I), (II) (2) (II), (III)

✓(3) (I), (IV) (4) (II), (IV)

26. The disease caused by the virus having double stranded nucleic acid with ribose sugar as genetic material is :

(1) Tobacco mosaic disease

(2) Cauliflower mosaic disease

(3) Dahlia mosaic disease

✓(4) Rice stunting disease

రైబోస్ చక్కెరతో కూడిన రెండు పోగుల కేంద్రకామ్లాన్ని జన్యు పదార్థంగా కలిగిన వైరస్‌చే కలిగే వ్యాధి :

(1) పొగాకు మొజాయిక్ తెగులు

(2) కాలిఫ్లవర్ మొజాయిక్ తెగులు

(3) డాహ్లియా మొజాయిక్ తెగులు

✓(4) వరి గిడసబారే తెగులు

**Rough Work**

27. Study the following table and identify the *correct* sequence of cells which shows the path of water movement between them :

| Cell | Osmotic Potential (MPa) | Pressure Potential (MPa) |
|---|---|---|
| A | –0.95 | 0.40 |
| B | –0.75 | 0.40 |
| C | –0.85 | 0.25 |
| D | –0.65 | 0.25 |

ఈ క్రింది పట్టికను అధ్యయనం చేసి కణాల మధ్య నీటి గమన మార్గాన్ని తెలిపే సరియైన కణాల వరుసక్రమము గుర్తించండి :

| కణం | ద్రవాభిసరణ శక్మం (MPa) | పీడన శక్మం (MPa) |
|---|---|---|
| A | –0.95 | 0.40 |
| B | –0.75 | 0.40 |
| C | –0.85 | 0.25 |
| D | –0.65 | 0.25 |

(1) D → B → C → A
(2) B → C → D → A
(3) C → B → A → D
✓(4) B → D → A → C

28. The right sequence of carriers which involve in the transport of excess $Na^+$ ions out of the cell in salt resistant plants is :

(1) Uniporter, Symporter
(2) Symporter, Antiporter
(3) Antiporter, Uniporter
✓(4) Uniporter, Antiporter

లవణ నిరోధక మొక్కలలో అధిక $Na^+$ అయాన్‌లను కణం బయటకు రవాణా జరవడానికి వాహకాలు ఈ వరసక్రమంలో పనిచేస్తాయి:

(1) యూనిపోర్టర్, సిమ్‌పోర్టర్
(2) సిమ్‌పోర్టర్, ఆంటీపోర్టర్
(3) ఆంటీపోర్టర్, యూనిపోర్టర్
✓(4) యూనిపోర్టర్, ఆంటీపోర్టర్

Rough Work

29. Study the following lists :

| List I | | List II | |
|---|---|---|---|
| (A) | Sulphur | (I) | Cytochrome-C-Oxidase |
| (B) | Molybdenum | (II) | IAA synthesis |
| (C) | Copper | (III) | Biotin |
| (D) | Manganese | (IV) | Dinitrogenase |
| | | (V) | Oxygen evolving complex |

ఈ క్రింది జాబితాలను అధ్యయనం చేయండి :

| జాబితా I | | జాబితా II | |
|---|---|---|---|
| (A) | సల్ఫర్ | (I) | సైటోక్రోమ్-సి-ఆక్సిడేజ్ |
| (B) | మాలిబ్డినమ్ | (II) | IAA సంశ్లేషణ |
| (C) | కాపర్ | (III) | బయోటిన్ |
| (D) | మాంగనీస్ | (IV) | డైనైట్రోజినేజ్ |
| | | (V) | ఆక్సిజన్ నిర్గమన సంక్లిష్టం |

The *correct* match is :

ఇది సరియైన జోడింపు:

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (III) | (IV) | (II) | (I) |
| (2) | (IV) | (III) | (I) | (II) |
| ✓(3) | (III) | (IV) | (I) | (V) |
| (4) | (IV) | (I) | (II) | (V) |

30. The carbon ratio of lutein, abscisic acid and $GA_{27}$ is :

లూటిన్, అబ్సిసిక్ ఆమ్లం, $GA_{27}$ ల కర్బన నిష్పత్తి:

(1) 6 : 3 : 4
(2) 5 : 3 : 4
✓(3) 8 : 3 : 4
(4) 4 : 3 : 5

**Rough Work**

31. Arrange the following respiratory substrates in decreasing order of $CO_2$ molecules released when one molecule of each of them is oxidized :

(I) Tripalmitin
(II) Oleic acid
(III) Triolein
(IV) Malic acid

ఒక అణువు ఆక్సీకరణం చెందడం వల్ల విడుదలయ్యే $CO_2$ అణువుల సంఖ్య ఆధారంగా ఈ క్రింది శ్వాసక్రియ అథస్థ పదార్థాలను అవరోహణ క్రమంలో అమర్చండి :

(I) ట్రైపామిటిన్
(II) ఓలిక్ ఆమ్లం
(III) ట్రయోలిన్
(IV) మాలిక్ ఆమ్లం

(1) (I), (II), (IV), (III)
(2) (III), (IV), (II), (I)
✓(3) (III), (I), (II), (IV)
(4) (III), (II), (IV), (I)

---

32. **Assertion (A) :** The energy requirement for the formation of one hexose molecule is more in *Chlorella* than in Sugarcane.

**Reason (R) :** The formation of phosphoenol pyruvic acid from pyruvic acid requires two ATP molecules.

The *correct* one is :

(1) Both (A) and (R) are true and (R) is the correct explanation of (A)
(2) Both (A) and (R) are true but (R) is not the correct explanation of (A)
(3) (A) is true but (R) is false
✓(4) (A) is false but (R) is true

**నిశ్చితం (A) :** ఒక అణువు హెక్సోస్ ఏర్పడటానికి చెరుకు కంటే క్లోరెల్లాకు ఎక్కువ శక్తి అవసరం

**కారణం (R) :** పైరువిక్ ఆమ్లం నుండి ఫాస్ఫోఇనాల్ పైరువిక్ ఆమ్లం ఏర్పడటానికి రెండు ATP లు అవసరం

ఇది సరియైనది:

(1) (A) మరియు (R) రెండూ సరియైనవి (A) కు (R) సరియైన వివరణ
(2) (A) మరియు (R) రెండూ సరియైనవి కాని (A) కు (R) సరియైన వివరణ కాదు
(3) (A) సరియైనది కాని (R) సరియైనది కాదు
✓(4) (A) సరియైనది కాదు కాని (R) సరియైనది

---

**Rough Work**

33. Eight molecules of an enzyme solution is mixed with 1000 molecules of the substrate in a reaction mixture. If it converts 80% of the substrate into product in five minutes, then its turnover number is :

ఎనిమిది అణువులు గల ఒక ఎన్‌జైమ్ ద్రావణంను 1000 అణువుల అధస్థ పదార్థం గల చర్యా మిశ్రమంలో కలుపబడినది. ఈ ఎన్‌జైమ్ ఐదు నిమిషాలలో 80% అధస్థ పదార్థాన్ని అంత్య ఉత్పన్నంగా మార్చినట్లైతే, దాని టర్నోవర్ సంఖ్య :

(1) 10 (2) 15

✓(3) 20 (4) 60

34. Study the following lists :

| List I | | List II | |
|---|---|---|---|
| (A) | Oxidative decarboxylation | (I) | Carbonic anhydrase |
| (B) | Competitive inhibition | (II) | Malic enzyme |
| (C) | Metal ion as co-factor | (III) | Pepsin |
| (D) | Organic molecule as co-factor | (IV) | Peroxidase |
| | | (V) | Succinic dehydrogenase |

ఈ క్రింది జాబితాలను అధ్యయనం చేయండి :

| జాబితా I | | జాబితా II | |
|---|---|---|---|
| (A) | ఆక్సీకరణ డీకార్బాక్సిలేషన్ | (I) | కార్బొనిక్ అన్‌హైడ్రేజ్ |
| (B) | పోటీపడే నిరోధకత | (II) | మాలిక్ ఎన్‌జైమ్ |
| (C) | లోహపు అయాను సహకారకం | (III) | పెప్సిన్ |
| (D) | కర్బనపు అణువును సహకారకం | (IV) | పెరాక్సిడేజ్ |
| | | (V) | సక్సినిక్ డీహైడ్రోజినేజ్ |

The *correct* match is :

ఇది సరియైన జోడింపు:

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (II) | (I) | (V) | (IV) |
| (2) | (V) | (II) | (III) | (I) |
| ✓(3) | (II) | (V) | (I) | (IV) |
| (4) | (V) | (I) | (II) | (IV) |

**Rough Work**

35. Which of the following statements related to protein synthesis are *true* ?

(I) Transcribed *hn*-RNA and *m*-RNA of gene are similar in size

(II) The 3′ CCA end of *t*-RNA acts as amino acid binding site

(III) *f*-met-*t*-RNA binds on to the 'P' site in ribosome

(IV) The protein factor called $RF_3$ helps in recognizing the termination codon

ఈ క్రింది వ్యాఖ్యలలో ప్రోటీన్ సంశ్లేషణకు సంబంధించి సరిగా వ్యక్తపరిచినవి ఏవి?

(I) అనులేఖనం చేయబడిన జన్యువు యొక్క *hn*-RNA, *m*-RNA లు రెండూ ఒకే పరిమాణంలో ఉంటాయి

(II) *t*-RNA లో 3′ CCA కొన అమైనో ఆమ్ల బంధిత ప్రదేశంగా పనిచేస్తుంది

(III) *f*-met-*t*-RNA రైబోసోమ్‌లో 'P' స్థలంతో బంధితమై ఉంటుంది

(IV) $RF_3$ అనబడే ప్రోటీన్ కారకం అంతిమ కోడాన్‌లను గుర్తించడానికి తోడ్పడుతుంది

(1) (I), (III) ✓(2) (II), (III)

(3) (II), (IV) (4) (I), (IV)

36. If 'X' molecules of ATP are utilized to produce one molecule of glucose during photosynthesis of a $C_3$ plant and 'Y' molecules of ATP are formed through substrate level phosphorylation during the breakdown of one molecule of glucose in aerobic respiration, then the ratio of 'X' and 'Y' is :

$C_3$ మొక్కల కిరణజన్యసంయోగక్రియలో ఒక అణువు గ్లూకోస్ ఏర్పడటానికి 'X' అణువుల ATP వినియోగం, వాయు సహిత శ్వాసక్రియలో ఒక అణువు గ్లూకోస్ విచ్ఛిన్నమయినపుడు అధస్థపదార్థ స్థాయి ఫాస్ఫారిలేషన్ ద్వారా 'Y' అణువులు ATP ఏర్పాటు జరిగినచో, 'X', 'Y' ల నిష్పత్తి ఎంత?

✓(1) 3 : 1 (2) 5 : 2

(3) 1 : 1 (4) 2 : 3

**Rough Work**

**37.** Study the following lists :

| List I | List II |
|---|---|
| (A) Mass selection | (I) Co-10 rice variety |
| (B) Pure line selection | (II) Kufri red potato variety |
| (C) Spontaneous mutation | (III) Dharwar American cotton variety |
| (D) Clonal selection | (IV) Basmati rice variety |
| | (V) GEB-24 rice variety |

ఈ క్రింది జాబితాలను అధ్యయనం చేయండి :

| జాబితా I | జాబితా II |
|---|---|
| (A) విశాలవరణం | (I) Co-10 వరి రకం |
| (B) శుద్ధ వంశక్రమ వరణం | (II) కుఫ్రిరెడ్ బంగాళదుంప రకం |
| (C) యాదృచ్ఛిక ఉత్పరివర్తనం | (III) ధార్వార్ అమెరికన్ పత్తిరకం |
| (D) క్లోనల్ వరణం | (IV) బాస్మతి వరిరకం |
| | (V) GEB-24 వరిరకం |

The *correct* match is :

ఇది సరియైన జోడింపు:

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| ✓(1) | (III) | (I) | (V) | (II) |
| (2) | (III) | (V) | (I) | (II) |
| (3) | (II) | (IV) | (III) | (V) |
| (4) | (IV) | (I) | (III) | (II) |

**38.** Identify the *correct* combination of the following related to recombinant DNA technology :

(1) Ti plasmid—Artificially synthesized plasmid

(2) DNA probe—Radioactively labelled double stranded DNA

✓(3) Sticky ends of DNA—Facilitate the action of DNA Ligase

(4) Colony hybridization—Identification of antibiotic resistant gene

ఈ క్రింది వానిలో, రికాంబినెంట్ DNA టెక్నాలజీకి సంబంధించిన సరియైన జోడింపును గుర్తించండి :

(1) Ti ప్లాస్మిడ్—కృత్రిమంగా సంశ్లేషించబడిన ప్లాస్మిడ్

(2) DNA ప్రోబ్—రేడియోధార్మిక పదార్థాలతో కూడిన రెండు పోచల DNA

✓(3) DNA యొక్క అతుక్కొనే కొనలు — DNA లైగేజ్ క్రియావంతతకు ఉపయోగపడుట

(4) కాలనీ హైబ్రిడైజేషన్—సూక్ష్మ జీవనాశక నిరోధకతను చూపే జన్యువును గుర్తించడం

**Rough Work**

39. Study the following lists :

| List I | | List II | |
|---|---|---|---|
| (A) | B-vitamins rich SCP | (I) | *Dunaliella salina* |
| (B) | Fox fire | (II) | *Amanita muscaria* |
| (C) | Methionine deficient SCP | (III) | *Candida lipolytica* |
| (D) | Lysine rich SCP | (IV) | *Armillariella mellea* |
| | | (V) | *Methylophilus methylotrophus* |

ఈ క్రింది జాబితాలను అధ్యయనం చేయండి :

| జాబితా I | | జాబితా II | |
|---|---|---|---|
| (A) | బి-విటమిన్లు అధికంగా ఉండే ఏకకణ ప్రోటీన్ | (I) | డునాలియెల్లా సాలినా |
| (B) | ఫాక్స్‌ఫైర్ | (II) | అమానిటా మస్కేరియా |
| (C) | మిథియోనైన్ కొరతగల ఏకకణ ప్రోటీన్ | (III) | కాండిడా లైపోలిటికా |
| (D) | లైసిన్ అధికంగాగల ఏకకణ ప్రోటీన్ | (IV) | ఆర్మిల్లేరియెల్లా మిల్లియా |
| | | (V) | మిథైలోఫిలస్ మిథైలోట్రోఫస్ |

The *correct* match is :
ఇది సరియైన జోడింపు:

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| ✓(1) | (III) | (IV) | (I) | (V) |
| (2) | (III) | (II) | (I) | (IV) |
| (3) | (III) | (V) | (I) | (IV) |
| (4) | (I) | (IV) | (II) | (III) |

40. From the following, identify DNA fragment showing palindromic sequence :
ఈ క్రింది వానిలో పాలిన్ డ్రోమిక్ వరుసక్రమంను తెలిపే DNA ఖండితంను గుర్తించండి:

(1) 5′ A C T C T G 3′
| | | | | |
3′ T G A G A C 5′

(2) 5′ A A C C A G 3′
| | | | | |
3′ T T G G T C 5′

(3) 5′ T T G A G T 3′
| | | | | |
3′ A A C T C A 5′

✓(4) 5′ G T G C A G 3′
| | | | | |
3′ C A C G T C 5′

**Rough Work**

## ZOOLOGY

41. **Statement (S) :** Populations of a species inhabiting different geographical areas are in a continuous process of adaptation to their surrounding environments and this leads to the evolution of new species.

**Reason (R) :** Geographical barriers obstruct interbreeding of populations of a species leading to reproductive isolation and evolution of new species.

(1) Both (S) and (R) are not true

(2) Only (S) is true but not (R)

(3) Both (S) and (R) are true but (R) does not explain (S)

✓(4) Both (S) and (R) are true and (R) is correct explanation to (S)

**వాక్యము (S) :** భిన్న భౌగోళిక ప్రాంతాలలో నివసించే ఒక జాతికి చెందిన జనాభాలు, నిరంతరం వాటి పరిసరాలకు తగిన అనుకూలనాలను పొందుతుంటాయి. దీనివల్ల కొత్త జాతుల పరిణామం జరుగుతుంది

**కారణం (R) :** భౌగోళిక అవరోధాలు, ఒక జాతికి చెందిన జనాభాలో, అంతర ప్రజననాన్ని అవరోధించి, ప్రత్యుత్పత్తి పరంగా వివక్తత ఏర్పరచి, కొత్త జాతి ఆవిర్భావ పరిణామానికి దారితీస్తాయి

(1) (S) మరియు (R) రెండునూ తప్పు

(2) (S) మాత్రమే సరియైనది కాని (R) తప్పు

(3) (S) మరియు (R) రెండునూ సరియైనవి కాని (S) కు (R) సరియైన వివరణ కాదు

✓(4) (S) మరియు (R) రెండునూ సరియైనవి మరియు (S) కు (R) సరియైన వివరణ ఇస్తుంది

---

**Rough Work**

42. Which of the following statements are *correct* with regard to Deuterostomes ?

(*a*) The blastopore develops into anus in adult
(*b*) The blastopore develops into mouth in adult
(*c*) Cleavage is radial and indeterminate
(*d*) Cleavage is spiral and determinate

(1) (*a*) and (*c*)
(2) (*a*) and (*b*)
(3) (*b*) and (*d*)
(4) (*b*) and (*c*)

డ్యుటిరోస్టోములకు సంబంధించి ఈ క్రింది వానిలో సరియైన సమాధానాలు గుర్తించుము

(*a*) ప్రౌఢ జీవులలో ఆది ఆంత్రరంధ్రము (బ్లాస్టోపోర్) పాయువుగా మారును
(*b*) ప్రౌఢ జీవులలో ఆది ఆంత్ర రంధ్రము నోరుగా మారును
(*c*) విదళనము వ్యాసార్థ మరియు అనిర్ధారిత పద్ధతిలో జరుగును
(*d*) విదళనము సర్పిల మరియు నిర్ధారిత పద్ధతిలో జరుగును

(1) (*a*) మరియు (*c*)
(2) (*a*) మరియు (*b*)
(3) (*b*) మరియు (*d*)
(4) (*b*) మరియు (*c*)

43. Choose the animal which exhibits the following characteristics :

(*a*) Marine habitat
(*b*) Bilateral symmetry with cephalization
(*c*) Haemocoel as principal body cavity
(*d*) Eyes similar to that of vertebrates

(1) Jelly fish
(2) Cuttle fish
(3) Silver fish
(4) Dog fish

ఈ క్రింది లక్షణాలను ప్రదర్శించు జంతువును గుర్తించుము :

(*a*) సముద్ర జీవనము
(*b*) ద్విపార్శ్వ సౌష్ఠవము, శీర్షధరత్వము
(*c*) రక్త కుహరము ప్రధాన శరీర కుహరం
(*d*) నేత్రములు సకశేరుకముల నేత్రములను పోలియుండును

(1) జెల్లి చేప
(2) కటిల్ చేప
(3) సిల్వర్ చేప
(4) డాగ్ చేప

**Rough Work**

44. Which of the following is the *correct* sequence of cell cycle ?

ఈ క్రింది వానిలో ఏది కణచక్ర క్రమములో సరి అనది?

The correct answer is :

సరి అయిన సమాధానము:

(1) $G_1 \rightarrow G_2 \rightarrow S \rightarrow M$  (2) $S \rightarrow M \rightarrow G_2 \rightarrow G_1$

✓(3) $G_1 \rightarrow S \rightarrow G_2 \rightarrow M$  (4) $M \rightarrow S \rightarrow G_2 \rightarrow G_1$

45. Match the types of animal tissues given under List I with the parts/organs in which they occur, given under List II :

| List I (Tissue) | | List II (Part/Organ) | |
|---|---|---|---|
| (A) | Squamous epithelium | (I) | Walls of nose |
| (B) | Hyaline cartilage | (II) | Bowman's capsule |
| (C) | Adipose tissue | (III) | Iris |
| (D) | Smooth muscle | (IV) | Yellow bone marrow |
| | | (V) | Ear pinna |

క్రింద ఇవ్వబడిన జాబితా I లోని వివిధ జంతు కణజాలములను జాబితా II లో ఇవ్వబడిన భాగములు/అవయవాలతో జతపరుచుము :

| జాబితా I (కణజాలం) | | జాబితా II (భాగం/అవయవం) | |
|---|---|---|---|
| (A) | శల్కాల ఉపకళ | (I) | నాసిక కుడ్యాలు |
| (B) | కాచాభమృదులాస్థి | (II) | బొమన్స్ గుళిక |
| (C) | ఎడిపోజ్ కణజాలము | (III) | పరితారక |
| (D) | నునుపు కండరము | (IV) | పసుపు అస్థిమజ్జ |
| | | (V) | చెవి దొప్ప |

The *correct* match is :

సరి అయిన జత:

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (V) | (I) | (IV) | (II) |
| (2) | (V) | (IV) | (I) | (III) |
| ✓(3) | (II) | (I) | (IV) | (III) |
| (4) | (II) | (IV) | (I) | (III) |

Rough Work

46. The plane that divides the body into right and left halves :

(1) Transverse (2) Frontal

(3) Sagittal (4) Radial

దేహాన్ని కుడి మరియు ఎడమ అర్థభాగాలుగా విభజించు తలము :

(1) అడ్డు (2) ఫ్రాంటల్

(3) సమాయత (4) వలయ

47. Match the following :

| | List I | | List II |
|---|---|---|---|
| (A) | Reticulopodia | (I) | Lecithium |
| (B) | Lobopodia | (II) | Collozoum |
| (C) | Filopodia | (III) | Globigerina |
| (D) | Axopodia | (IV) | Ceratium |
| | | (V) | Entamoeba |

క్రింది వానిని జతపరుచుము :

| | జాబితా I | | జాబితా II |
|---|---|---|---|
| (A) | జాలకపాదాలు | (I) | లెసిథియమ్ |
| (B) | లంబికాపాదాలు | (II) | కొల్లోజోవమ్ |
| (C) | తంతుపాదాలు | (III) | గ్లోబిజరైన |
| (D) | కిరణపాదాలు | (IV) | సిరేషియమ్ |
| | | (V) | ఎంటమీబా |

The *correct* match is :

సరి అయిన జత:

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (III) | (IV) | (II) | (I) |
| (2) | (III) | (V) | (I) | (II) |
| (3) | (IV) | (V) | (I) | (III) |
| (4) | (II) | (III) | (I) | (IV) |

**Rough Work**

48. The fusion of pronuclei of dissimilar gametes is called :
(1) Syngamy (2) Anisogamy
(3) Isogamy (4) Hologamy
రూప సాదృశ్యం లేని రెండు ప్రాక్కేంద్రకాల (బీజకణాల) కలయికను ఇలా అంటారు:
(1) సింగామి (2) అసమసంయోగం
(3) సమసంయోగం (4) హోలోగమి

49. The process by which a new structure is formed in the tissue of the host during parasitic infection :
(1) Hyperplasia (2) Neoplasia
(3) Hypertrophy (4) Gigantism
ఒక పరాన్న జీవి సంక్రమణము వలన అతిథేయి కణజాలంలో ఒక క్రొత్త నిర్మాణం ఏర్పడు పద్ధతి :
(1) హైపర్‌ప్లాసియా (2) నియోప్లాసియా
(3) హైపర్‌ట్రోఫి (4) అతికాయత

50. Match the following :

| | Parasite | Infective Stage | Disease Caused |
|---|---|---|---|
| (A) | Plasmodium vivax | (I) 3rd stage larva | (*a*) Filariasis |
| (B) | Taenia solium | (II) Cystic stage | (*b*) Benign tertian malaria |
| (C) | Entamoeba histolytica | (III) Sporozoite | (*c*) Amoebic dysentery |
| (D) | Wuchereria bancrofti | (IV) Cysticercus | (*d*) Taeniasis |

క్రింది వానిని జతపరుచుము :

| | పరాన్నజీవి | సాంక్రమిక దశ | సంభవించే వ్యాధి |
|---|---|---|---|
| (A) | ప్లాస్మోడియం వైవాక్స్ | (I) 3వ దశ లార్వా | (*a*) ఫైలేరియాసిస్ |
| (B) | టీనియాసోలియమ్ | (II) కోశస్థ దశ | (*b*) బినైన్ టెర్షియన్ మలేరియా జ్వరము |
| (C) | ఎంటమీబా హిస్టోలైటికా | (III) స్పోరోజాయిట్ | (*c*) అమీబిక్ విరేచనాలు |
| (D) | ఉకరేరియా బాంక్రాఫ్టి | (IV) సిస్టిసెర్కస్ | (*d*) టీనియాసిస్ |

The *correct* match is :
సరి అయిన జత:
(1) A(III) (*b*) B(IV) (*d*) C(II) (*c*) D(I) (*a*)
(2) A(III) (*b*) B(IV) (*d*) C(I) (*c*) D(II) (*a*)
(3) A(IV) (*a*) B(II) (*d*) C(I) (*b*) D(III) (*c*)
(4) A(III) (*b*) B(IV) (*d*) C(I) (*a*) D(II) (*c*)

**Rough Work**

51. In pheretima, septa are absent between some of the segments. They are :
ఫెరిటిమాలో కొన్ని ఖండితాల మధ్య విభాజకాలు ఉండవు అవి:
The correct answer is :
సరి అయిన సమాధానము:

(1) $\frac{1}{2}, \frac{2}{3}, \frac{9}{10}, \frac{10}{11}$
(2) $\frac{1}{2}, \frac{2}{3}, \frac{3}{4}, \frac{9}{10}$
(3) $\frac{4}{5}, \frac{9}{10}, \frac{10}{11}, \frac{14}{15}$
(4) $\frac{1}{2}, \frac{2}{3}, \frac{8}{9}, \frac{10}{11}$

52. In pheretima, the open type of nephridia are located in these segments :
(1) 4th, 5th and 6th
(2) 2nd to the last
(3) 16th to the last
(4) 7th, 9th and 13th

ఫెరిటిమాలో వివృత వృక్కాలు ఈ ఖండితాలలో ఉండును :
(1) 4, 5 మరియు 6
(2) 2 నుండి చివరివరకు
(3) 16 నుండి చివరివరకు
(4) 7, 9 మరియు 13

53. The cells, present in the fat bodies of cockroach, which contain symbiotic bacteria that synthesize amino acids are :
(1) Trophocytes
(2) Mycetocytes
(3) Oenocytes
(4) Urate cells

బొద్దింకలో క్రొవ్వు దేహాల యందు, ఎమైనో ఆమ్లాల సంశ్లేషణకు ఉపయోగపడే, సహ జీవన బాక్టీరియాలుండు కణాలు :
(1) ట్రోఫోసైట్లు
(2) మైసిటోసైట్లు
(3) ఈనోసైట్లు
(4) యూరేట్ కణాలు

54. In cockroach, the thermoreceptor sensilla are present on :
(1) Antenna, maxillary and labial palps
(2) Labrum, maxillary and labial palps
(3) First, second and third tarsomeres of tarsus
(4) Anal cerci and pedicel of antennae

బొద్దింకలో ఉష్ణ గ్రాహిక సెన్సిల్లాలు దీనిపై ఉంటాయి :
(1) స్పర్శ శృంగాలు, జంభికా మరియు అధర స్పర్శ శృంగాలు
(2) ఓష్ఠం, జంభికా మరియు అధర స్పర్శ శృంగాలు
(3) టార్సస్‌లో మొదటి, రెండు, మూడు టార్సోమియర్‌లు
(4) పాయుపాంగాలు మరియు స్పర్శ శృంగ పెడిసెల్

Rough Work

55. **Statement (S) :** Biting and chewing mouth parts are the most primitive type of mouth parts in insects.

**Reason (R) :** Holometabolus insects have biting and chewing type of mouth parts in their larvae.

(1) Both (S) and (R) are correct and (R) is the correct explanation of (S)
(2) Both (S) and (R) are correct and (R) is not the correct explanation of (S)
(3) (S) is correct but (R) is wrong
(4) (S) is wrong but (R) is correct

**వ్యాఖ్య (S) :** కీటకాలలో కొరికి నమిలే రకపు నోటి భాగాలు ఆదిమరకము

**కారణం (R) :** సంపూర్ణ రూప విక్రియ చెందే కీటకాల డింభకాలలో, కొరికి నమిలే రకాల నోటి భాగాలుంటాయి

(1) (S) మరియు (R) రెండు సరియైనవి మరియు (S) కు (R) సరియైన వివరణ
(2) (S) మరియు (R) రెండు సరియైనవి మరియు (S) కు (R) సరియైన వివరణ కాదు
(3) (S) సరియైనది, కాని (R) సరియైనది కాదు
(4) (S) సరియైనది కాదు, కాని (R) సరియైనది

56. Which one of the following arthropods is viviparous ?

(1) Palaemon (2) Palamnaeus
(3) Pediculus (4) Periplaneta

ఈ క్రింది ఆర్థ్రోపోడా జీవులలో ఏది శిశూత్పాదకము?

(1) పాలిమాన్ (2) పేలామ్నియస్
(3) పెడిక్యులస్ (4) పెరిప్లానెటా

57. Shannon's index (H) represents :

(1) The relation between two randomly selected individuals of the same species in a habitat
(2) Relative abundance of each species
(3) The probability that two randomly selected individuals in the habitat belong to the same species
(4) Number of genes of a specific trait that exist within a population

షానోన్ సూచిక (H) దీనిని సూచిస్తుంది :

(1) ఒక ఆవాసంలో ఒకే జాతికి చెందిన యథేచ్ఛగా ఎన్నుకోబడిన రెండు జీవుల మధ్య సంబంధము
(2) ప్రతీ [illegible]
(3) ఒక ఆవాసంలో ఒకే జాతికి చెందిన యదృచ్ఛిగా ఎన్నుకోబడిన జీవుల మధ్య సంభావ్యతను తెలియచేస్తుంది
(4) ఒక జనాభాలో ఉండే ఒక లక్షణానికి సంబంధించిన జన్యువుల సంఖ్య

**Q.No. 57 DELETED**

**Rough Work**

58. The scientific name of Kashmiri stag is :
(1) Sus salvanius (2) Grus leucogeranus
✓(3) Cervus elaphus hanglu (4) Ailurus ochraceus
కాశ్మీరీ స్టాగ్ యొక్క శాస్త్రీయ నామము :
(1) ససిసాల్వేనియస్ (2) గ్రస్ లూకో జెరానస్
✓(3) సెర్వస్ ఎలిఫస్ హంగ్లూ (4) ఎయిలూరస్ ఆక్రేసియస్

59. Select the animal from the examples given below which exhibits neoteny in its larval stage :
(1) Amphiuma (2) Typhlonectes
✓(3) Ambystoma (4) Necturus
ఈ క్రింది ఉదాహరణలలో డింభకదశలో నియోటినీని ప్రదర్శించే జీవిని గుర్తించుము:
(1) ఆంఫియూమా (2) టిఫ్లోనెక్టస్
✓(3) ఆంబీస్టొమా (4) నెక్టురస్

60. Ductus Botalli connects :
(1) Two systemic arches
✓(2) Pulmonary and systemic arches
(3) Systemic and carotid arteries
(4) Carotid and pulmonary arteries
డక్టస్ బొటాలి వీటిని కలుపుతుంది :
(1) రెండు దైహిక చాపాలను
✓(2) పుపుస మరియు దైహిక చాపాలను
(3) దైహిక మరియు కరోట ధమనులు
(4) కరోట మరియు పుపుస ధమనులు

61. Which of the following exhibit discontinuous distribution ?
(1) Ratitae and Osteichthyes
(2) Metatheria and Carinatae
✓(3) Dipnoi and Ratitae
(4) Prototheria and Urodela
ఈ క్రింది వానిలో ఏవి విచ్ఛిన్న విస్తరణను ప్రదర్శించును?
(1) రాటిటే & ఆస్టిక్థిస్
(2) మెటాథీరియా & కారినేటే
✓(3) డిప్నాయ్ & రాటిటే
(4) ప్రొటోథీరియా & యూరోడిలా

Rough Work

62. The animal with epipubic bones and a chorioallontoic placenta is :
(1) Opossum rat (2) Koala bear
(3) Marsupial bandicoot (4) Opossum
అధిజఘనాస్థులు మరియు పరాయు-అళింద రకానికి చెందిన జరాయువు కలిగిన జీవి :
(1) అపోసమ్ ఎలుక (2) కోలా ఎలుగు
(3) మార్సూపియల్ పందికొక్కు (4) అపోసమ్

63. Arrange the *correct* sequence of enzymes which act on food in different regions of alimentary canal :
(*a*) Pepsin (*b*) Ptyalin
(*c*) Dipeptidase (*d*) Carboxypeptidase
ఆహార నాళములో వివిధ భాగములలో ఆహారముపై చర్య జరిపే ఎంజైముల క్రమమును వ్రాయుము :
(*a*) పెప్సిన్ (*b*) టైలిన్
(*c*) డైపెప్టయిడేజు (*d*) కార్బాక్సీ పెప్టయిడేజు
The correct answer is :
సరి అయిన జవాబు:
(1) (*a*) (*c*) (*b*) (*d*) (2) (*b*) (*a*) (*d*) (*c*)
(3) (*a*) (*d*) (*c*) (*b*) (4) (*b*) (*a*) (*c*) (*d*)

64. Number of oxygen molecules bound in a saturated haemoglobin molecule :
(1) One (2) Two
(3) Three (4) Four
ఒక సంతృప్త హీమోగ్లోబిన్ పరమాణువులో బంధింపబడియున్న ఆక్సిజన్ పరమాణువుల సంఖ్య :
(1) ఒకటి (2) రెండు
(3) మూడు (4) నాలుగు

65. Mitral valve is :
(1) Right atrio-ventricular valve
(2) Left atrio-ventricular valve
(3) Eustachian valve
(4) Spiral valve
మిట్రల్ కవాటము :
(1) కుడి కర్ణికా-జఠరికా కవాటము
(2) ఎడమ కర్ణికా- జఠరికా కవాటము
(3) యుస్టాచియన్ కవాటము
(4) సర్పిల కవాటము

**Rough Work**

66. Which of the following is an autoimmune disorder ?

(1) Hypothyroidism (2) Acromegaly
(3) Gigantism (4) Grave's disease

ఈ క్రింది వానిలో ఏది స్వయం అసంక్రామ్యతా లోపం?

(1) హైపోథైరాయిడిజం (2) ఏక్రోమెగాలి
(3) అతికాయత్వం (4) గ్రేవ్స్ వ్యాధి

67. Which one of the following statements is not true with reference to the genes of eukaryotic animals?

(1) RNA polymerase allows the transcription of structural genes to synthesize a polycistronic *m*-RNA
(2) Many genes have stretches of nitrogen bases that code for amino acids and are called 'exons'
(3) Heterogenous nuclear RNA (hn RNA) is synthesized from split genes
(4) The bases that do not code for amino acids are called 'introns'

ఈ క్రింది వ్యాఖ్యలలో ఏ లక్షణము నిజకేంద్రక జీవుల జన్యువులకు సంబంధించినది కాదు?

(1) RNA పాలిమరేజ్, నిర్మాణ జన్యువుల నుంచి పాలిసిస్ట్రానిక్ *m*-RNA అనువర్తనములో సంశ్లేషణ జరుపును
(2) అనేక జన్యువులలోని నత్రజని క్షారాలు, అమైనో ఆమ్లాలను సంకేతం చేస్తాయి. వీటిని 'ఏక్సాన్'లు (Exons) అంటారు
(3) స్ప్లిట్ జన్యువుల నుంచి విషమ జాతీయ కేంద్రక RNA (hn RNA) ఏర్పడును
(4) జన్యువులలో అమైనో ఆమ్లాలను సంకేతం చేయని క్షారాలను 'ఇంట్రాన్లు' (introns) అంటారు

68. Match vertebral number and the corresponding region in rabbit :

| List I | List II |
|---|---|
| (A) Cervical | (I) 16 |
| (B) Thoracic | (II) 7 |
| (C) Caudal | (III) 3 or 4 |
| (D) Sacral | (IV) 12 or 13 |

కుందేలు యొక్క వెన్నుపూసల సంఖ్యను ఆ ప్రదేశముతో సరిగా జతపరచుము :

| జాబితా I | జాబితా II |
|---|---|
| (A) గ్రీవా | (I) 16 |
| (B) వక్ష | (II) 7 |
| (C) పుచ్ఛ | (III) 3 లేక 4 |
| (D) కటి | (IV) 12 లేక 13 |

The *correct* match is / సరి అయిన జోడింపు:

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| (1) | (IV) | (III) | (II) | (I) |
| (2) | (II) | (IV) | (I) | (III) |
| (3) | (I) | (II) | (III) | (IV) |
| (4) | (III) | (I) | (IV) | (II) |

**Rough Work**

69. Which event of the 'action potential' is indicated by the letter (A) in the diagram ?




(1) Influx of $K^+$
(2) Efflux of $Na^+$
(3) Influx of $Na^+$
(4) Efflux of $K^+$

చిత్రంలోని (A) అక్షరం 'క్రియాశక్మం'లోని ఏ ఘటనను సూచిస్తుంది?




(1) $K^+$ అంతరాభివాహం
(2) $Na^+$ బాహ్యాభివాహం
(3) $Na^+$ అంతరాభివాహం
(4) $K^+$ బాహ్యాభివాహం

Rough Work

70. Identify the 'place of hydrolysis of ATP' and the 'power stroke' in muscle contraction, in the picture given below :




The correct answer is :

(1) (A) and (D)
(2) (B) and (C)
(3) (C) and (D)
(4) (A) and (B)

క్రింద ఇవ్వబడిన చిత్రంలో కండర నంకోచ చర్యలో అగువడు ATP' విచ్ఛిన్నము, మరియు ''పవర్ స్ట్రోక్'' జరుగు ప్రాంతాలను గుర్తించుము :




సరి అయిన జవాబు:

(1) (A) మరియు (D)
(2) (B) మరియు (C)
(3) (C) మరియు (D)
(4) (A) మరియు (B)

Rough Work

71. The inability to regulate the concentration of sodium ions in the blood could be due to the improper functioning of one of the following :

(1) Adenohypophysis : It produces ACTH

✓(2) Adrenal cortex : It produces aldosterone

(3) Adrenal medulla : It produces epinephrine

(4) Pars nervosa : It produces ADH

ఈ క్రింది వానిలో ఒకటి సరిగా పనిచేయక పోవటం వలన రక్తంలో సోడియం అయాన్ల గాఢత నియంత్రణ జరుగదు :

(1) ఎడినోహైపోఫైసిస్ : ఇది ACTH ను స్రవించును

✓(2) అధివృక్క వల్కలం : ఇది ఆల్డోస్టిరాన్‌ను స్రవించును

(3) అధివృక్క దవ్వ : ఇది ఎపినెఫ్రిన్‌ను స్రవించును

(4) పార్స్ నర్వోసా : ఇది ADH ను స్రవించును

72. The Macrophages present in the liver are called :

(1) Microglial cells

(2) Histiocytes

(3) Lymphocytes

✓(4) Kupffer cells

కాలేయములోని స్థూల భక్షక కణాలను ఏమంటారు?

(1) మైక్రోగ్లియల్ కణాలు

(2) హిస్టియోసైట్లు

(3) లింఫోసైట్లు

✓(4) కఫర్ కణాలు

73. A mother with blood group 'B' type has a child with blood group type 'O'. What is the possibility of the genotypes of that mother and father ?

The correct answer is :

(1) $I^AI^A$ (father) and $I^BI^O$ (mother)

(2) $I^AI^B$ (father) and $I^BI^B$ (mother)

✓(3) $I^AI^O$ (father) and $I^BI^O$ (mother)

(4) $I^BI^O$ (father) and $I^AI^O$ (mother)

'B' రక్త వర్గం కల ఒక తల్లికి 'O' రక్త వర్గంకల సంతానము ఉన్నప్పుడు, ఆ తల్లి మరియు తండ్రి యొక్క జన్యురూపములు ఎలాగుండును?

సరి అయిన జవాబు:

(1) $I^AI^A$ (తండ్రి) మరియు $I^BI^O$ (తల్లి)

(2) $I^AI^B$ (తండ్రి) మరియు $I^BI^B$ (తల్లి)

✓(3) $I^AI^O$ (తండ్రి) మరియు $I^BI^O$ (తల్లి)

(4) $I^BI^O$ (తండ్రి) మరియు $I^AI^O$ (తల్లి)

**Rough Work**

74. Drumstick Barr bodies are found in :
(1) All RBC of females
(2) All RBC of males
✓(3) Some neutrophils of females
(4) Some neutrophils of males

డ్రమ్‌స్టిక్ బార్ దేహాలు ఈ క్రింది వాటిలో ఎందులో ఉండును :
(1) స్త్రీలలోని అన్ని ఎర్ర రక్త కణాలలో
(2) పురుషులలోని అన్ని ఎర్ర రక్త కణాలలో
✓(3) స్త్రీలలోని కొన్ని న్యూట్రోఫిల్ కణాలలో
(4) పురుషులలోని కొన్ని న్యూట్రోఫిల్ కణాలలో

75. Match the following in Drosophila with reference to sex determination :

| List I (Ratio of X Chromosomes to Autosomes) X/A | | List II (Sex) | |
|---|---|---|---|
| (A) | 0.5 | (1) | Metafemale |
| (B) | 1.0 | (2) | Metamale |
| (C) | 1.5 | (3) | Male |
| (D) | 0.33 | (4) | Intersex |
| (E) | 0.67 | (5) | Female |

డ్రోసోఫిలాలో లింగ నిర్ధారణకు సంబంధించి క్రింది వానిని జతపరుచుము :

| జాబితా I (X క్రోమోసోములు మరియు ఆటోసోముల నిష్పత్తి) X/A | | జాబితా II (లింగము) | |
|---|---|---|---|
| (A) | 0.5 | (1) | అదిస్త్రీ |
| (B) | 1.0 | (2) | అదిపురుష |
| (C) | 1.5 | (3) | పురుష |
| (D) | 0.33 | (4) | సమలింగ |
| (E) | 0.67 | (5) | స్త్రీ |

The *correct* match is :
సరి అయిన జోడింపు:

| | (A) | (B) | (C) | (D) | (E) |
|---|---|---|---|---|---|
| (1) | (3) | (1) | (2) | (4) | (5) |
| ✓(2) | (3) | (5) | (1) | (2) | (4) |
| (3) | (1) | (4) | (2) | (5) | (3) |
| (4) | (2) | (3) | (1) | (4) | (5) |

**Rough Work**

76. **Statement (S) :** The concept of survival of the fittest is central to natural selection.

**Reason (R) :** Individuals who possess advantageous characters to adapt to the environment have better potential for survival.

(1) Only (S) is true but not (R)
(2) Both (S) and (R) are true but (R) is not the correct explanation to (S)
✓(3) Both (S) and (R) are true and (R) is the correct explanation to (S)
(4) Both (S) and (R) are not true

**వ్యాఖ్యానం (S) :** ప్రకృతి వరణమునందు ''యోగ్యతమాల సార్థక జీవనము'' కేంద్రముగా ఉండును

**కారణము (R) :** వాతావరణానికి అనుకూల లక్షణములు కలిగిన జీవులు సమర్థమైన జీవనాన్ని గడపగలవు

(1) (S) మాత్రము నిజము, (R) కాదు
(2) (S) మరియు (R) నిజము, కాని (S) కు (R) సరైన వివరణ కాదు
✓(3) (S) మరియు (R) రెండూ నిజమే, మరియు (S) కు (R) సరైన వివరణ
(4) (S) మరియు (R) రెండూ నిజము కాదు

77. Find the frequency of heterozygotes in a population which exhibits the Hardy-Weinberg equilibrium, if the frequencies of the two alleles in the population are 0.6 and 0.4 :

హార్డీ-వీన్ బర్గ్ సమతాస్థితిని ప్రదర్శించు ఒక జనాభాలో రెండు యుగ్మ వికల్పాల పౌనఃపున్యం 0.6 మరియు 0.4గా ఉన్నప్పుడు, ఆ జనాభాలో విషమ యుగ్మజాల పౌనఃపున్యంను కనుగొనుము:

(1) 0.80 (2) 0.64
✓(3) 0.48 (4) 0.32

78. Haemopoietic stem cells are :

(1) Totipotent cells
✓(2) Pleuripotent and multipotent cells
(3) Unipotent cells
(4) Differentiated cells

హీమోపోయిటిక్ కాండ కణాలు:

(1) సర్వశక్తి కణాలు (టోటీపొటెంట్)
✓(2) ప్లూరీపొటెంట్ మరియు మల్టీపొటెంట్ కణాలు
(3) యూనీపొటెంట్ కణాలు
(4) విభేది కృతమైన కణాలు

**Rough Work**

79. The application of Polymerase Chain Reaction is :
(1) to demonstrate DNA as genetic material
✓(2) to replicate specific DNA sequences at high temperatures
(3) to determine minerals in biological tissue
(4) to replicate RNA sequences at low temperatures
పాలిమరేస్ చైన్ రియాక్షన్ యొక్క అనువర్తనము :
(1) DNA ను జన్యుపదార్థంగా ప్రదర్శించుటకు
✓(2) అధిక ఉష్ణోగ్రతలవద్ద ఒక నిర్దిష్ట DNA క్రమమును పునరుత్పత్తి చేయుటకు
(3) జీవకణజాలములయందు లవణములను నిర్ధారించుటకు
(4) తక్కువ ఉష్ణోగ్రతలవద్ద RNA క్రమమును పునరుత్పత్తి చేయుటకు

80. Match the following :

| | List I (Common Name) | | List II (Scientific Name) |
|---|---|---|---|
| (I) | Cat fish | (A) | Clarias batrachus |
| (II) | Milk fish | (B) | Chanos chanos |
| (III) | White shrimp | (C) | Heteropneustes fossilis |
| (IV) | Grey mullet | (D) | Mugil cephalus |
| | | (E) | Penaeus monodon |
| | | (F) | Penaeus indicus |

ఈ క్రింది వానిని జతపరుచుము :

| | జాబితా I (సాధారణ నామము) | | జాబితా II (శాస్త్రీయ నామము) |
|---|---|---|---|
| (I) | క్యాట్ ఫిష్ | (A) | క్లారియస్ బట్రాకస్ |
| (II) | మిల్క్ ఫిష్ | (B) | చానోస్ చానోస్ |
| (III) | వైట్ ష్రింప్ | (C) | హెటిరోన్యూస్టిస్ ఫాసిలిస్ |
| (IV) | గ్రేముల్లేట్ | (D) | మ్యుగిల్ సెఫాలస్ |
| | | (E) | పీనియస్ మొనోడాన్ |
| | | (F) | పీనియస్ ఇండికస్ |

The *correct* match is :
సరి అయిన జోడింపు:

| | (I) | (II) | (III) | (IV) |
|---|---|---|---|---|
| (1) | (A) | (C) | (E) | (D) |
| (2) | (B) | (D) | (E) | (A) |
| ✓(3) | (A) | (B) | (F) | (D) |
| (4) | (B) | (D) | (F) | (A) |

**Rough Work**

## PHYSICS

81. A body weighs 22.42 gm and has a measured volume of 4.7 cc. The possible error in the measurement of mass and volume are 0.01 gm and 0.1 cc. Then the maximum error percentage in the density will be :
22.42 గ్రా. ద్రవ్యరాశి గలిగిన ఒక వస్తువు ఘనపరిమాణము 4.7 cc గా కొలవబడినది. ద్రవ్యరాశి మరియు ఘనపరిమాణము కొలతలలోని దోషాలు వరుసగా 0.01 గ్రా మరియు 0.1 cc అయితే వస్తువు సాంద్రతలోని గరిష్ఠ దోష శాతము :
(1) 22%
(2) 2.2%
(3) 0.22%
(4) 0.022%

82. A man moves 20 m North, then 10 m east and then $10\sqrt{2}$ m South-West, his displacement is :
(1) 20 m North
(2) $10\sqrt{2}$ m North-West
(3) $10\sqrt{2}$ m South-East
(4) 10 m North
ఒక మనిషి మొదట 20 మీ ఉత్తరంగా ప్రయాణించి అక్కడి నుండి 10 మీ తూర్పుగా వెళ్ళి అక్కడ నుండి నైఋతి దిశగా (South-West) $10\sqrt{2}$ మీ. ప్రయాణిస్తే, అతని స్థాన భ్రంశము :
(1) ఉత్తరంగా 20 మీ.
(2) వాయవ్య దిశ (North-West) లో $10\sqrt{2}$ మీ.
(3) ఆగ్నేయ దిశ (South-East) లో $10\sqrt{2}$ మీ.
(4) ఉత్తరంగా 10 మీ.

83. An electron moving at a speed of $5 \times 10^6$ ms$^{-1}$ is shot through a sheet of paper which is $2.1 \times 10^{-4}$ cm thick. The electron emerges from the paper with speed of $2 \times 10^6$ ms$^{-1}$. The time taken by the electron in seconds to pass through the paper sheet is :
$5 \times 10^6$ ms$^{-1}$ వేగంతో ప్రయాణిస్తున్న ఎలక్ట్రాన్ $2.1 \times 10^{-4}$ cm మందం గల కాగితాన్ని ఢీకొని $2 \times 10^6$ ms$^{-1}$ వేగంతో దాని ద్వారా బయటకు వచ్చినది. కాగితం ద్వారా ఎలక్ట్రాన్ ప్రయాణించుటకు పట్టు కాలం సెకన్లలో :
(1) $5 \times 10^{-12}$
(2) $6 \times 10^{-13}$
(3) $3 \times 10^{-12}$
(4) $5 \times 10^{-13}$

**Rough Work**

84. Match conservation laws in List 'I' with the processes in List 'II' :

| | List 'I' | | List 'II' |
|---|---|---|---|
| (A) | Linear momentum | (I) | Elastic collision |
| (B) | Angular momentum | (II) | Inelastic collision |
| (C) | Kinetic energy | (III) | No external force |
| (D) | Total energy | (IV) | No external torque |
| | | (V) | All physical processes |

జాబితా 'I' లోని నిత్యత్వ నియమాలను జాబితా 'II' లోని ప్రక్రియతో జతపరుచుము :

| | జాబితా 'I' | | జాబితా 'II' |
|---|---|---|---|
| (A) | రేఖీయ ద్రవ్యవేగం | (I) | స్థితిస్థాపక అభిఘాతము |
| (B) | కోణీయ ద్రవ్యవేగం | (II) | అస్థితిస్థాపక అభిఘాతము |
| (C) | గతిజ శక్తి | (III) | బాహ్య బలం లేనప్పుడు |
